## 'రిజల్ట్సు వచ్చాక'

అక్షరాల పరిశీలించుకొన్న పిల్ల కళ్ళు
వెక్కి వెక్కి ఏడుస్తాయి.
మెదడు ముంగిట్లో నేసుకొన్న
ఊహాల పందిళ్ళు పెళ్లగా నేల జారుతాయి.
అలకదారిన రంగు బొమ్మలు
కిసుక్కున నవ్వుతాయి.
ఒంటరి సుడిగాలి ఎద పడి శిల కట్టేస్తుంది.
వెనుక పడిన కాళ్ళు ముందుకు వెళుతూ
జాలి దుమ్ము రేపుతాయి.
ఉక్కిరి బిక్కిరి చేస్తాయి.
పరువు ఏరి తీసుకు వచ్చిందని నాన్న
మాపుల బండ కొయ్య తగిలిస్తాడు
కుక్క తోక మార్కులకు కుచ్చులు పెట్టి
తన గొప్పదనాన్ని ప్రదర్శిస్తాడు తమ్ముడు
అహంమీద నీళ్ళు కుమ్మరించి
సిగరెట్టు పొగతో నవ్వరిస్తాడు అన్న
అమ్మ నిస్తేజమైన మాపుల ఒడిలో
చెదరిల్లిన మౌనం
హఠాత్తుగా భగ్నమౌతుంది
నిపుగా పెరుగుతున్న మొక్క తల్లి వేరును
ఎవరో కొరికేస్తారు.
కంప్యూటర్ తన గ్రేడ్ తెలుసుకొనేలోగానే
రైలు చక్రాల కింద ఓ నెంబరు నలిగిపోతుంది
ఛిద్రమైన మేను కళంకం అంటుతో బయిస్తుంది
ఓ మూల వార్తగా పండి పేపరు ఉదయాన్నే
వడ్డిస్తుంది.

- గౌరీ శంకరరావు

పోయేది. స్నేహ రుచి ఒకనాటిదైనా, నిత్యం లాలా జలంలా నిల్చిపోతుంది. ఒక స్నేహితుని పతనానికీ, చావుకూ తనే కారకుడన్న అభియోగం, ఒక ఖూనీ కోరుపై చేసిన అభియోగం వంటిదే! ఇది తన మనసులోంచి పోవాలంటే రెడ్డి తన తప్పును ఒప్పుకుంటేనే!

రిటైరయ్యే ముందు ఆఫీసులో వినాయకరావు చేరాడు. ఒకనాడు రెడ్డి కొడుకు తన తండ్రికి రావలసిన మెడికల్ బిల్లు విషయం తెలుసుకోడానికి వచ్చాడు.

వాడిని యెదరగా కూర్చోబెట్టి.

"మీ నాన్న అపీలుకు కోర్టుకు వెళ్తానని నాతో చెప్పాడు. వెళ్లాడా?"

"ఆ పేపర్లు లాయర్లకు యిచ్చాడండి. మళ్లీ మరునాటి రోజు వెళ్లి తెచ్చేసాడండి. ఎన్నిసార్లు చెప్పినా చూద్దాం.. చూద్దాం.. టైముందని అనే వాడు" "ఆ కాగితాలు మళ్లీ లాయరుకు ఇవ్వ లేదా?"

"లేదండి- నాన్నగారు బీరువాలో తాళం వేసుకుని మరీ వుంచారు. ఆసుపత్రిలో చేర్చేముందు ఈ కాగితాలు గురించి అడిగాను." "ఏమన్నారు"

"నాకో మిత్రుడున్నాడు. అతనొక్కడే నాకు సరైన సలహా యిచ్చాడు. ఆ కాగితాలు బీరువాలో లేవు. ఏనాడో చింపేసానని చెప్పాడండి"

వినాయకరావుకు యెందరో మిత్రులున్నారు. అందులో గొప్ప మిత్రుడు రెడ్డి అన్న నిర్ధారణకు వచ్చి కన్నీళ్లతో అతని స్మృతికి నివాళులర్పించుకున్నాడు.


దీపావళి పండుగ సందర్భంగా సరికొత్త స్టాకు వచ్చినది!

కంచిటిషూ కంచిముత్తుచెక్స్ కంచికళాక్షేత్ర మైసూర్‌క్రేప్ కంచికోర

కంచివెయ్యిబుట్ట కంచిజాకార్డ్స్ కంచిబ్రోకేడ్స్ ఇంకా ఎన్నో రకాలు

20% వరకు ప్రత్యేక తగ్గింపు

Kanchi
కంచి షోరూమ్ (ప.సి)
(పెండ్లి పట్టు చీరెల సొసైటి)
షాపు నెం:25&26, V.H.R.కాంప్లెక్స్
గోపాలరెడ్డి రోడ్, గవర్నరుపేట
విజయవాడ-2, Ph:61655 P.P